జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## ఖమ్మం

సోమవారం | 24 మార్చి | 2025 | పేజీలు : 4



# సిటీ సెంట్రల్ కన్వెన్షన్‌లో ముస్లిం మత పెద్దల ఇఫ్తార్

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** రంజాన్ పవిత్ర మాసంలో భాగంగా ఖమ్మం నగరంలో స్థానిక వైరా రోడ్ రోటరీ నగర్ పరిధిలో మత పెద్దలు ఘనంగా ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. మత సామరస్యంగా జరుపుకునే పండుగలలో అందరూ పాల్గొని విందు వేడుకను జయప్రదం చేశా రు. ఈ కార్యక్రమానికి ముస్లిం సహోదరుల ఆహ్వానం మేరకు మైనారిటీ పట్టణ అధ్యక్షుడు, ఏఐసీసీ మెంబర్ మహ్మద్ జావేద్ ముఖ్యఅతిథిగా హాజరై మైనారిటీ పెద్దలకు, ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో



ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పూవాళ్ళ దుర్గ ప్రసాద్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ముస్లిం పెద్దలు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.




# రామయ్య పెళ్లికి రండి..!

## సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు భట్టి, తుమ్మలకు ఆహ్వానం

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** భక్తుల కొంగుబంగారం భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి శ్రీరామనవమి తిరుకల్యాణ బ్రహ్మోత్సవాల్లో పాల్గొనాల్సిందిగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ని ఆహ్వానించారు. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి ని కలిసిన మంత్రి కొండా సురేఖ , భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం అర్చకులు, అధికారులు ఈ మేరకు ఆహ్వాన పత్రిక అందించారు. సీఎం గారితో పాటు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క కి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి కూడా ఆహ్వానం అందించారు. భద్రాద్రి శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్ ను ముఖ్యమంత్రి డిప్యూటీ సీఎం, మంత్రులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో భద్రాచలం రాములవారి ఆలయ అభివృద్ధికి సంబంధించి అవసరమైన భూసేకరణ, ఇతర వివరాలను ముఖ్యమంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అవసరమైన భూసేకరణ, నిధులకు సంబంధించిన పూర్తి వివరాలు అందించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యర్, దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్, భద్రాచలం ఆలయ ఈవో రమాదేవి, ఆలయ అర్చకులు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తిచేయాలి

### మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

### ఏదులాపురం మునిసిపల్ ప్రాంతంలో పర్యటించి పలు రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** వర్షాకాలంలోపు ఏదులాపురం మునిసిపాలిటీలో చేపట్టిన రోడ్డు అభివృద్ధి పనులు పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖా మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆది వారం మంత్రి ఏదులాపురం మునిసిపల్ ప్రాంతంలో పర్యటించి పలు రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసారు. గుర్రాలపాడులో 2 కోట్ల 85 లక్షలతో గుర్రాలపాడు నుండి కొత్త నారాయణపురం వరకు బీ.టీ. రోడ్డు నిర్మాణం, వెంకటగిరిలో 2 కోట్ల 4 లక్షలతో వెంకటగిరి ఎస్సీ, బీసీ కాలనీ నుండి ఖమ్మం గుదిమళ్ళ జెడ్పీ రోడ్డు వరకు బిటి రోడ్డు, గుదిమళ్ళలో కోటి 95 లక్షలతో గుదిమల్ల నుండి తొర్రివాగు డొంక రైస్ మిల్లు వరకు చేపట్టిన బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపనలు చేసారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఏదులాపురం ప్రాంతంలో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని వచ్చే వర్షాకాలం లోపు పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు. ప్రజల అవసరాల మేరకు - మిగతా 4లో

## పట్టణంలో సీఎం రిలీఫ్ చెక్కుల పంపిణీ



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** ఆదివారం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు సిఫారసు మేరకు ఖమ్మం నియోజకవర్గం ఖమ్మం పట్టణానికి సంబంధించిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అక్షరాల 21 లక్షల 75 వేల రూపాయల నగదు గల చెక్కులను దాదాపు 71 మంది లబ్ధిదారులకు సంబంధించిన చెక్కులను రాష్ట్ర యువజన నాయకులు తుమ్మల యుగంధర్ ఖమ్మం నగర మేయర్ పూనకొల్లు నిరజ ఆధ్వర్యంలో నగరంలోని కార్పొరేటర్ల ముఖ్య నాయకులకు అందించడం జరిగింది. మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు డివిజన్ పరిధిలోని కార్పొరేటర్లు, డివిజన్ ముఖ్య నాయకులు లబ్ధిదారులకు ఇంటి వద్దే లబ్ధిదారులకు అందించాలని మంత్రి తెలిపారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం వ్యవసాయ శాఖ మార్కెట్ చైర్మన్ యరగర్ల హనుమంతరావు,మల్లిడి వెంకటేశ్వర్లు ,రాపర్తి శరత్,కొప్పెర ఉపేందర్,మిక్కిలినేని నరేందర్ ,ఎండి ఖాదర్ బాబా,ఆళ్ల అంజి రెడ్డి,కమతం రామకృష్ణ ,తుపాకుల శ్రీను,బాణాల లక్ష్మణ్,నారాల నరేష్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## అప్పజెప్పిన పనిని నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** ఖమ్మం నగరపాలక సంస్థలో పని చేస్తున్న 29వ డివిజన్ జవాన్ వెంకటేశ్వర్ల మరియు జేసీబీ డ్రైవర్ బాబు లకు సంబంధించి నిర్లక్ష్య వ్యవహారంపై చర్యలు తీసుకోబడ్డాయి. సానిటరీ సూపర్వైజర్ సూచించిన విధంగా 29వ డివిజన్లో చెత్త తొలగింపు పని చేయాల్సిన ఇరువురు, ఆ పనిని పక్కనపెట్టి ప్రైవేట్ ఫ్లాట్‌లో వ్యక్తిగత పనులు చేస్తున్నారు. అధికారిక విధులను నిర్లక్ష్యం చేసిన కారణంగా, సానిటరీ సూపర్వైజర్ ఆదేశాల మేరకు జవాన్ వెంకటేశ్వర్ల మరియు జేసీబీ డ్రైవర్ బాబు ఇద్దరికీ ఐదు రోజుల జీతం కోత విధించబడింది.

## ప్రయాణికుల దాహార్తి తీర్చిన విశ్రాంతి ఆర్టీసీ డ్రైవర్

**కల్లూరు, మార్చి 23 (ప్రజా జ్యోతి) :** కల్లూరు నూతన బస్టాండ్ లో ప్రయాణికుల దాహార్తి తీర్చడం కోసం విశ్రాంత ఆర్టీసీ డ్రైవర్ యంగల వెంకటేశ్వర్లు తన సొంత డబ్బులతో వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేసి ప్రయాణికుల మన్ననలు పొందాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండ తీవ్రతను ఎక్కువగా ఉండటం వల్ల నా వంతుగా బస్టాండ్ లో ఉన్న




ప్రయాణికుల కోసం,వారి దాహార్తి తీర్చడం కోసం వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.ప్రయాణికుల దాహార్తి తీర్చిన వైవీలు ను ప్రయాణికులు స్థానికులు అభినందించారు.

# చంద్రబాబుపై కేసీఆర్ చేసిన వ్యాఖ్యలను ఖండించిన

## టీడీపి నాయకులు హరిష్ చంద్ర


**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** మాజీ సీఎం కేసీఆర్ ఏపీ సీఎం చంద్రబాబుపై చేసిన అనుచిత వ్యాఖ్యలపై స్పందిస్తూ తెలుగుదేశంపార్టీ జిల్లా కార్యాలయంలో ఖమ్మం పార్లమెంటు హడ్ హక్ కమిటీ సభ్యులు కేతినేని హరీష్ చంద్ర మాట్లాడుతూ... మాజీ సీఎం కేసీఆర్ ఎర్రవల్లి లోని తన ఫామ్ హౌస్ లో బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో ఆంధ్రా లో చంద్రబాబు కూటమి కట్టడం వల్లే గెలిచారు ఒంటరిగా అయితే గెలిచేవారు కాదు అని, ఏపీ రాజకీయాలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన తీరును తీవ్రంగా ఖండించారు, బాబు లాగా ఎవరితో పొత్తు పెట్టుకోబోమని బిజెపి మెడపై కత్తి పెట్టిన లొంగలేదని ప్రగల్బాలు పలుకుతున్నారు కేసీఆర్... అసలు మీతో ఏ పార్టీ పొత్తు పెట్టుకోవడానికి చూస్తుందో తెలపాలన్నారు, కాంగ్రెస్ పార్టీతోనా లేక బిజెపితోనా మీరు బిజెపి పార్టీతో కలవడానికి కాళ్ళ వేళ్ళ పడిన శసేమిరా అన్నారని స్వయంగా ప్రధాని నరేంద్ర మోడీ గారు పత్రిక ముఖంగా అన్న విషయం మర్చిపోయారా.. మీతో ఏ పార్టీ పొత్తుకు ఒప్పుకోకనే సింగిల్గా పోటీ చేస్తా అంటున్నారని తెలంగాణ ప్రజలకు తెలుసు అన్నారు, గత ఎన్నికల్లో మీరు కాంగ్రెస్ ను గెలిపిస్తే ఉత్తంకుమార్ రెడ్డి ఫైల్ పట్టుకొని అమరావతి, ఢిల్లీ, చుట్టూ తిరగాలని తెలంగాణ ఆగమవుతుందని సాధించుకున్నది దీని కోసమేనా అని ఎన్నికల ప్రచారంలో తెలంగాణ సెంటిమెంట్ మళ్లీ రగిలించలేదా అని గుర్తు చేశారు, మళ్ళా అదే తంతుగా చంద్రబాబు నాయుడు తెలంగాణ ను ఎన్డీఏ కూటమితో వస్తున్నాడని తెలంగాణ ను ఆంధ్రాతో కలిపేస్తాడని మళ్లీ తెలంగాణ సెంటిమెంట్ వాడుకుందామని చూస్తున్నారు, రెండుసార్లు తెలంగాణ ప్రజలు నమ్మి ఓటేసి గెలిపిస్తే ఏం చేశారు స్థానిక పార్టీని టీఆర్ఎస్ ను బీఆర్ఎస్ గా మార్చి మహారాష్ట్ర లో తెలంగాణ సొమ్ము తో పోటీ చేయలేదా... దేశ్ కి నేత కావాలని చూడలేదా ఆంధ్రాలో నీ పార్టీ తరపున అధ్యక్షుని ప్రకటించలేదా



నువ్వు చేస్తే తప్పు లేదు కానీ ఇక్కడే పుట్టి రెండు రాష్ట్రాలను మచ్చ లేకుండా పాలించిన పార్టీ సంపాదన సృష్టించిన టిడిపి పార్టీ వస్తే తప్పు... ఖబర్దార్ కెసిఆర్ మీరు మీ అబ్బాయి కేటీఆర్ చంద్రబాబుపై,టిడిపి పై నోటికొచ్చినట్లు మాట్లాడే టిడిపి అభిమానుల దెబ్బకు ఇంట్లో కూర్చున్నారు, జాగ్రత్తగా నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడండి లేకుంటే బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా భూస్థాపితం అయిపోతుందని హెచ్చరించారు. అదేవిధంగా సిఎం రేవంత్ రెడ్డి టీటీడీ దేవస్థానం పై చేసిన వ్యాఖ్యలు తెలంగాణ నుండి టీటీడీ సిఫారసు లెటర్లను స్పందించట్లేదని ఉద్దేశించి మాట్లాడి తెలంగాణ ప్రజలను రెచ్చగొడుతూ టిటిడి చైర్మన్ ను ప్రాధేయపడేది ఏంటి వాళ్లకు టిటిడి దేవస్థానం ఉంటే మనకు యాదాద్రి దేవస్థానం లేదా.. అంటూ అనుచిత వ్యాఖ్యలు చేశారని కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి అందరివాడని వారిపై భక్తులకు ద్వేషం వచ్చేలా మాట్లాడిన తీరు రాష్ట్రానికి మంచిది కాదని దేవస్థానాల మధ్య తేడాలు చూపకూడదని రాజకీయాలలో దేవుళ్లను లాగ వద్దని టిటిడి లడ్డు విషయంలో జగన్ పరిస్థితి ఓటమి పాలై ఏమైందో గుర్తుంచుకోవాలని తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

# ధనాకుల హనుమంతరావు చిత్రపటానికి ఘన నివాళి

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** కామేపల్లి మండలంలోని పండితాపురం గ్రామంలో ఇటీవల మరణించిన కొండాయిగూడెం సొసైటీ చైర్మన్ ధనకుల హనుమంతరావ చిత్రపటానికి ఘన నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించి,కుటుంబ సభ్యులను పరామర్శించి,తన ప్రగాఢ సానుభూతి తెలిపిన రాష్ట్ర తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు యంగ్ డైనమిక్ లీడర్ తుమ్మల యుగంధర్ ఈ కార్యక్రమాలలో పాల్గొన్న ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మానుకొండ రాధా కిషోర్,కామేపల్లి మండల కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు గింజల నర్సిరెడ్డి,మాజి ఎంపిటిసిలు నల్లమోతు లక్ష్మయ్య , రామ్ రెడ్డి జగన్నాథ రెడ్డి,తోటకూర శివయ్య,వర్కింగ్ ప్రెసిడెంట్ ద మ్మలపాటి సత్యనారాయణ సొసైటీ వైస్ చైర్మన్ గుజ్జర్లపూడి రాంబాబు,బల్లెపల్లి మాజీ సర్పంచ్ భాష , యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు దొడ్డ వేణుగారు, తోటకూర



భద్రయ్య, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ధరావత్ అనురాధ, బెల్లంకొండ వాసు,యల్నాటి కోటేశ్వరరావు , దొబ్బల సురేష్ , తదితర నాయకులు పాల్గొన్నారు.

# లిఫ్ట్ స్థితిగతులు, కంపెనీ వివరాలుపై వివరణ

## డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ఓ డా. బి. సైదులు

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** ఖమ్మం పట్టణం లో వైరా రోడ్ నందు గల ప్రసూన ప్రైవేట్ ఆసుపత్రి నందు అపరేషన్ చేసిన సట్టు సరోజని (62)అనే రోగిని అపరేషన్ థియేటర్ నుండి ఐ సి యూ కు లిఫ్ట్ ద్వారా తరలించే సమయం లో లిఫ్ట్ అదుపు తప్పి స్ట్రెచర్ పైనే ప్రాణాలు విడిచిన మహిళ అనే విషయం పై ప్రాథమిక విచారణ నిమిత్తం డిప్యూటీ డి ఎం ఎచ్ ఓ డాక్టర్ సైదులును ఆదేశించాగా, వెంటనే డాక్టర్ సైదులు తమ సిబ్బంది తో ఆసుపత్రి కి చేరుకొని విచారణ చేపట్టి ఆసుపత్రి డాక్టర్ ను అడిగి తెలుసుకొని సాంకేతిక లోపంతో లిఫ్ట్ అదుపు తప్పి ప్రమాదానికి గురి అయినట్లు గుర్తించి, అట్టి విషయం ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారికి నివేదించారు. అనంతరం ఆసుపత్రి కి లిఫ్ట్ యొక్క స్థితిగతులు, కంపెనీ వివరాలు, ఎన్ని సంవత్సరాలనుండి వాడుతున్నారు ఇంతకుముందు ఏవైనా సమస్యలు ఉన్నాయా అనే విషయాలను పూర్తి నివేదిక సమర్పించాలని




ఆసుపత్రి కి నోటీసు పంపించారు. పూర్తి నివేదిక వచ్చిన తదుపరి ఆసుపత్రి యాజమాన్యం నిర్లక్ష్యం అయితే చట్ట ప్రకారం చర్యలుంటాయని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి తెలిపారు.

# పలు సమస్యలపై వీరనారీమణుల ఫిర్యాదు



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** జిల్లా కేంద్రమైన ఖమ్మం నగరానికి సమీపంలోని రఘునాథ పాలెం మండలం పరిధిలోని పువ్వాడ ఉదయ నగర్ కు సంబంధించిన పలు సమస్యలపై ఆదివారం కాంగ్రెస్ నాయకుడు తుమ్మల యుగంధర్‌కు వీరనారీమణుల ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో ఫిర్యాదు చేస్తూ , వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆ సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉపేంద్ర బాయి మాట్లాడుతూ పువ్వాడ ఉదయ నగర్ మాజీ సర్పంచ్ కాంపాటీ లలిత, టిఆర్ఎస్ నాయకుడు ఆమె భర్త రవి లు ఇళ్ల స్థలాలను అమ్ముకున్న వైనం, అసైన్డ్ భూములను సైతం ఆక్రమించుకొని వెంచర్లు చేసిన బాగోతంపై సమగ్ర విచారణ చేసి, శిక్షించాలని కోరారు. ఇదే సమయంలో పంచాయతీ నిధు లను దుర్వినియోగం చేసిన అంశంపై కూడా దర్యాప్తు చేయాలన్నారు. మాజీ సర్పంచ్ లలిత సోదరుడు నరసింహారావు లక్ష్మీ అనే వివాహితను ప్రేమ పేరుతో లోబదుర్చుకోని, శారీరిక అవసరాలను తీర్చుకొని , పైగా ఆమె నుండి చేబదుల పేరుతో లక్ష రూపాయలులి, బంగారం సైతం తీసుకున్న విషయంపై కూడా ఫిర్యాదు చేశమన్నారు. వారి నుండి లక్ష్మి కు ప్రాణహాని ఉందని , దీనిపై ఇచ్చిన ఫిర్యాదును వాపసు తీసుకోవాలని బాధితురాలును బెదిరిస్తున్నారని తెలిపారు . బాధితు రాలులక్ష్మికు న్యాయం చేకూర్చాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట సమితి సభ్యులు విజయ, జ్యోతి, చందు, ప్రమీల , లలిత బాధితురాలు లక్ష్మి పాల్గొన్నారు.

# ఎన్జీవో కావేటి రాధాకృష్ణమూర్తికి డాక్టరేట్ అరుదైన గౌరవం

## సత్య నాగ స్వచ్ఛంద సేవ సొసైటీ ద్వారా సేవలకి

**కల్లూరు, మార్చి 23 (ప్రజా జ్యోతి) :** మండల పరిధిలో వెన్నవల్లి గ్రామ నివాసి కావేటి రాధాకృష్ణమూర్తి అరుదైన గౌరవం డాక్టరేట్ ఆదివారం పాండిచ్చేరిలో యునైటెడ్ నేషన్ ఇంటర్నేషనల్ ఇంటర్నేషనల్ ఫీస్ యూనివర్సిటీ నుంచి తీసుకోవటం సంతోషకరమని అన్నారు. తల్లిదండ్రుల మీద ఉన్న ప్రేమతో వారి పేరున సత్య నాగ సేవా సొసైటీ ఏర్పాటు చేసి తనవంతు సహాయంగా వస్త్రదానం అన్నదానం ఆర్థిక సహాయం చేసుకుంటూ తనదైన విధానంలో ఎంతో కొంత సహాయం చేస్తూ ఉన్న సందర్భంలో హ్యూమన్ రైట్స్ నేషనల్ కౌన్సిల్ ఆఫ్ పీపుల్ చైర్పర్సన్ డాక్టర్ ఉన్నం జ్ఞాన సుందరి అతని సేవలు గుర్తించి పత్రికలలో మీడియాలలో వచ్చిన కథనాలు ద్వారా అతనికి ఏదో ఒక అచీవ్మెంట్ ఇస్తే అదే సంతోషంతో ఇంకా కొంతమంది నీ ఆదుకుంటాడు అనే సదుద్దేశంతో ఆమె ప్రమోట్ చేసి గోపి కన్నన్ రిజిస్ట్రార్,జె ప్రభువు రాజేంద్రన్, డాక్టర్ గణేషన్,డాక్టర్ బి అంబిక నగ్రిత్,ప్రొఫెసర్ దొర్రై,డాక్టర్ డి లక్ష్మీకాంతం,డాక్టర్ ఎం కదిలివేర్, డాక్టర్ యూవీ రత్నం.చేతుల మీదుగా




మార్చి 23న తమిళనాడు రాష్ట్రంలో పాండిచ్చేరిలో ఆదివారం అతనికి బహుమతిగా డాక్టరేట్ బిరుదు రావటం చాలా సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో మౌనిక,వకల దేవీ,ఆంజనేయులు,మురళీ మోహన్, రామాదేవీ, జ్యోతి, విజయ్ కుమార్, బాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరులు భగత్ సింగ్, సుఖదేవ్, రాజగురుల స్ఫూర్తితో ఉద్యమించాలి

## సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను

**తిరుమలాయపాలెం, మార్చి 23, ప్రజాజ్యోతి :** దేశం కోసం ప్రాణాలను అర్పించిన అమరవీరులు భగత్ సింగ్, సుఖదేవ్, రాజగురు లను ఆదర్శంగా తీసుకొని వారి స్ఫూర్తితో ఉద్యమించాలని సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో తిరుమలయపాలెం సిపిఎం శాఖ ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలేసి నివాళు లర్పించారు. నెర్సుల వెంకటేష్ అధ్యక్షుల సభ జరిగింది. ఈ కార్యక్రమం ఉద్దేశించి కొమ్ము శ్రీను మాట్లాడుతూ దేశం కోసం చిరుప్రాయంలోనే దేశం కోసం ఉరికంభం ఎక్కి దేశం కోసం అంకితమైన మహావీరులని వారి ఆశయాలు సాధించటం కోసం యువత కంకణబద్దులు కావాలని ఆయన అన్నారు భగత్ సింగ్ చిన్న వయసులోనే దేశభక్తి భావాలు పునికి పుచ్చుకొని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని తరిమి కొట్టడం కోసం తమ జీవితాలను అంకితం ఇచ్చారని కొనియాడారు ఈ యొక్క కార్యక్రమంలో సిపిఎం శాఖ కార్యదర్శి నెర్సుల వెంకటేష్, మండల నాయకుడు దాసరి మహేందర్, తుళ్లూరు నాగేశ్వరరావు, కెవిపిఎస్ మండల అధ్యక్షుడు సోమపొంగు రాము, సిపిఎం



నాయకులు కొమ్ము వెంకన్న, పోలే బోయిన ముత్తయ్య, నేలమర్రి రాము, కొమ్ము నాగేశ్వరరావు, మద్దినేని శ్రీనివాస్, దుర్గా, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# మట్టా గెలుపుతో కాలినడకన ద్వారకా తిరుమలకు

## మొక్కు తీర్చుకున్న మధుబాబు యూత్ సభ్యులు



**సత్తుపల్లి, మార్చి 23 (ప్రజా జ్యోతి) :** సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కాంగ్రెస్ పార్టీలో టికెట్ రావాలని, అత్యధిక మెజార్టీతో గెలవాలని మండల పరిధిలోని పాకలగూడెం, గంగారం గ్రామానికి చెందిన దాసరి మధుబాబు యూత్ సభ్యు లు వారి గెలుపు పట్ల ద్వారకాతిరుమలకు కాలినడకన వస్తానని అప్పట్లో మొక్కుకున్నారు. ఆ దేవుడు ఆశీర్వాదం చేత టికెట్ రావటం,అత్యధిక మెజారిటీతో గెలవడంతో ఆదివారం 16 మంది సభ్యులు గంగారం సెంటర్లో గల ఆంజనేయస్వామి ఆలయంలో పూజల ప్రారంభించి, కాలినడకన ద్వారకాతిరుమలకు బయలుదేరినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మట్టా గెలుపు నియోజకవర్గానికి మలుపుగా ఉందని, ఎందరికో నిరుపేదలకు స్ఫూర్తిగా, అండగా ఉంటున్నారని అలాంటి వాళ్ళ కోసం మధుబాబు యూత్ సభ్యులు ఏమి చేయటానికైనా సిద్ధంగా ఉన్నామని, వారి అభివృద్ధికి చేయూతగా,మధుబాబు అండదండలతో గ్రామాలను అభివృద్ధిలో ముందు ఉంచేందుకు సహకరిస్తామని తెలియజేశారు. ద్వారకాతిరుమలకు బయలుదేరిన వారిలో మధుబాబు యూత్ ముఖ్య బాధ్యులు కోలగట్ల చెన్నకేశవరావు, ముత్తా అబ్బులు రావు, తిరుమలశెట్టి సాయి, వనపర్తి మోహన్రావు మలిశెట్టి రాంబాబు, పాకిన వెంకటకృష్ణ, చిన్ని వెంకటేశ్వరరావు, అరిగే భీమాచారి, జల్లిపల్లి వాసుదేవరావు ద్వారకా తిరుమల కు బయలుదేరిన వారిలో ఉన్నారు.

# పేరెంట్స్ స్టూడెంట్ ఉద్దేశించి మాట్లాడిన కాంగ్రెస్ నాయకుడు ఎండి ముస్తఫా




**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** ఖమ్మం లో స్మార్ట్ కిడ్స్ పాఠశాల యాన్యువల్ డే సెలబ్రేషన్స్ సందర్భంగా పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ నాయకులు ముస్తఫా మాట్లాడుతూ తల్లిదండ్రులు మాటలు వింటూ తమలోనే తెలివితేటలను ప్రదర్శిస్తూ చదువు, ఆటలపై శ్రద్ధ చూపుతూ విజయ్ కేతనం వైపు వెళ్లాలని, గురువులు చెప్పిన ప్రతి అంశాన్ని దృష్టిలో పెట్టుకొని క్రమశిక్షణతో మెలుగుతూ ముందుకు సాగాలని అన్నారు. పట్టుదల ఉంటే కానిది లేదు.శక్తి వంచనతో పోరాడితేనే విజయం నీదవుతుంది. అలా ముందుకు సాగాలి.తల్లిదండ్రుల కోరికలు తీర్చాన రోజూ ఆ స్టూడెంట్ కి మంచి గుర్తింపు ఉంటుందన్నారు.ఈ కార్యక్రమం లో ఇరిగేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, కార్పొరేటర్ శ్రావణి, సుధాకర్,పేరెంట్స్ తదితరులు పాలుగోన్నారు.

## ఖమ్మం 37 వ డివిజన్ నందు ఘనంగా ఇఫ్తార్ విందు



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** ముస్లింల పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా స్థానిక డివిజన్ లో గల జామా మసీదు నందు ఘనంగా ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా యువజన కాంగ్రెస్ నాయకులు వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్ పాల్గొని మత పెద్దలందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మహ్మద్ ఆశ్రిఫ్ డివిజన్ నాయకులు, కార్యకర్తలు, జామా మసీదు పెద్దలు పాల్గొన్నారు.

## ఆశవర్కర్ల ముందస్తు అరెస్టు అప్రజాస్వామికం



**తిరుమలాయపాలెం, మార్చి 23, ప్రజాజ్యోతి :** రాష్ట్ర ప్రభుత్వం ఆశవర్కర్లకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం లేదని నిరసిస్తూ చలో హైదరాబాద్‌కు పిలుపునిచ్చిన నేపథ్యంలో సోమవారం హైదరాబాద్‌కు వెళ్లే ఆశవర్కర్లను ముందస్తుగా తిరుమలాయపాలెం పోలీసులు ఆదివారం అరెస్టు చేశారు. ఆశవర్కర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం చలో హైదరాబాద్‌కు వెళు తున్న వారిని ప్రభుత్వం ముందస్తుగా అరెస్టు చేయడం అప్రజాస్వామికమన్నారు. అధికారంలోకి రాక ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఆశవర్కర్ల న్యాయమైన సమస్యలను పరిష్కరించడంతోపాటు వారికి ప్రధాన డిమాండ్ అయిన రూ.18 వేల జీతాన్ని ఇస్తామని చెప్పి, ఇప్పుడు ముఖం చాటేయడం దారుణమన్నారు. చేసేదేమి లేక ఆశవర్కర్లు తమ నిరసన గళాన్ని వినిపించేందుకు హైదరాబాద్‌కు వెళుతుంటే తిరుమలాయపాలెం పోలీస్ లు ఆదివారం వారిని ముందస్తుగా అరెస్టు చేశారని ఆరోపించారు. సమస్యలు నెరవేరే వరకూ తమ ఉద్యమం ఆగదన్నారు. అరెస్ట్ అయిన వారిలో తేట్టెలపాడు గ్రామానికి చెందిన ఆశ వర్కర్ చిన్నారి, సుబ్లేడ్ గ్రామానికి చెందిన ఆశ కార్యకర్తలు కూరపాటి లత, దోమల్ల సత్యవతి తదితరులు ఉన్నారు.

## రోడ్డు అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి..)

చేయవలసిన రోడ్డు నిర్మాణ పనులకు ప్రతిపాదనలు అందించాలని మంత్రి అధికారులకు సూచించారు. అనంతరం మంత్రివర్యులు గుదిమల్లలోని తిరుపతమ్మ తల్లి దేవాలయంలో అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, ఆర్డీఓ నరసింహారావు, పంచాయతీ రాజ్ ఈఈ వెంకట్ రెడ్డి, మునిసిపల్ కమీషనర్ ఏ. శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాంప్రసాద్, వివిధ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భగత్ సింగ్ వర్ధంతి వేడుకలు



**తిరుమలాయపాలెం, మార్చి 23, ప్రజా జ్యోతి :** విప్లవ యువ కిశోరాలు కామ్రేడ్. భగత్ సింగ్, సుఖదేవ్, రాజ్ గురు స్ఫూర్తితో కార్పొరేట్, మతోన్మాదాన్ని పాతరేద్దామని, వారి స్ఫూర్తితో యువతరం ప్రజల పక్షాన ఉద్యమించాలని సీపీఎం(ఎం.ఎల్ ) మాస్ లైన్. తిమ్మిడి హనుమంతరావు పిలుపునుఇచ్చారు. షహీద్, భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల అమరత్వం స్ఫూర్తితో యువకులు దేశంకోసం, దేశప్రజల బతుకులు మార్చడానికి కృషి చేయాలని సిపిఐ(ఎం.ఎల్ ) మాస్ లైన్. నాయకుడు తిమ్మిడి హనుమంతరావు అన్నారు షాహిద్ భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్ ల 94వ, వర్ధంతి సందర్భంగా తిరుమలాయపాలెం మండలం కాకరవాయి గ్రామంలో సిపిఐ, సిపిఎం, సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ ఆధ్వర్యంలో వర్ధంతి సభను నిర్వహించారు. ఈసందర్భంగా సిపిఐ (ఎం.ఎల్ ) మాస్ లైన్. ఖమ్మం జిల్లా నాయకులు తిమ్మిడి హనుమంతరావు మాట్లాడుతూ.... బ్రిటిష్ సామ్రాజ్యవాదులు భారతదేశాన్ని ఆర్థిక దోపిడికి గురి చేసిందికాక రాజకీయంగా సాంఘికంగా ప్రజల్ని నిలువు దోపిడీ చేశారన్నారు. బాల్యం నుండే భగత్ సింగ్ విప్లవ స్ఫూర్తిని తీసుకొని తన నిండు జీవితాన్ని దేశంకోసం ఇచ్చిన గొప్ప త్యాగజీవి అన్నారు. నవ్వుతూ ఉరికంబమెక్కి ఈ దేశంలో విప్లవం విజయవంతం కావాలని నినాదించిన ఉక్కు యువ నాయకులు కామ్రేడ్ భగత్, సింగ్, సుఖదేవ్, రాజ్ గురులన్నారు. నేడు యువత దేశంలో పెరిగిపోతున్న మత ఉన్మాదాన్ని, కార్పొరేట్ మతోన్మాదాన్ని బొంద పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. మతం వల్ల మనుషులు విచక్షణ కోల్పోయి మత ఘర్షణలకు పాల్పడుతున్నారని అన్నారు. దేశంలో నిరుద్యోగం, ఆర్థిక సంక్షోభం, పేదరికం విలియాతాండవం చేస్తుంటే కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కేవలం మతాన్ని అడ్డం పెట్టుకొని పరిపాలన సాగిస్తుందన్నారు. ప్రజల్ని ఆలోచించకుండా పక్కదారి పట్టిస్తున్నారు. రేపు సంక్షోభాలు పెరిగిపోతు పెద్ద ఎత్తున విప్లవాలు పెల్లుబుకుతాయి అన్నారు. ప్రజలు ముఖ్యంగా యువకులు ఈ దేశం గురించి ఆలోచించి దేశభక్తి కలిగి పోరాటాలలో ముందు నిలవాలన్నారు. కామ్రేడ్ భగత్ సింగ్, సుఖదేవ్, రాజ్ గురు ఆశయాలు సాధించాలంటే ఈ దేశంలో విప్లవం తీసుకురావడమేనన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యవర్గ సభ్యులు కొత్తపల్లి వెంకన్న, సిపిఐ గ్రామ కార్యదర్శి భూక్య శీను, సిపిఎం గ్రామ కార్యదర్శి వీరబోయిన నాగయ్య, సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ గ్రామ కార్యదర్శి కొత్తపల్లి శివ, గుండాల వెంకన్న, పరిపూర్ణాచారి, నల్లగట్టు చంటి, ఉడుగుల నరేష్, నల్లగట్టు కార్తీక్, ఉడుగుల మధు, నల్లగట్టు నవీన్, నల్లగట్టు రాజు, నల్లగట్టు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# జామియా మస్జిద్‌లో ఇఫ్తార్ విందు

**కమిటీ సదర్ హనీఫ్, మరికొందరు దాతల సహకారంతో ఇఫ్తార్ విందు**

**సుమారు 2000 మంది ముస్లింలకు ఇఫ్తార్ విందు**

**అతిథులుగా కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్రావు**



**కల్లూరు, మార్చి 23 (ప్రజా జ్యోతి) :** కల్లూరు పట్టణంలోని గల జామియా మస్జిద్ నందు రంజాన్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని 22 రోజులుగా ఉపవాసం ఉన్నవారికి జామియా మస్జిద్ కమిటీ సదర్ మహమ్మద్ హనీఫ్ మరికొందరు దాతల సహాయంతో ఇఫ్తార్ విందును సుమారు రెండువేల ముస్లిం సోదరులకు ఇచ్చారు. ఈ సందర్భంగా జామియా మస్జిద్ కమిటీ సదర్ హనీఫ్ మాట్లాడుతూ రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లింలు, ముస్లిమేతరులు అందరూ సుఖసంతోషాలతో ఆనందంగా జీవించాలని, అల్లా అందరినీ కాపాడాలని కోరుకుంటూ ప్రార్థనలు చేశారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ నాయకులు, ఆర్యవైశ్య జిల్లా మహాసభల అధ్యక్షులు పసుమర్తి చందర్రావు హాజరయ్యారు.ముస్లిం సోదరులకు రంజాన్ ఉపవాస దీక్ష పరులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మస్జిద్ కమిటీ సభ్యులు షేక్ బాజీ,షేక్ మహబూబ్ అలీ,చాన్ పాషా, ఆసిఫ్, ఖాలిద్,హైమత్ , యూసుఫ్,కాంగ్రెస్ నాయకులు యాస శ్రీకాంత్,బాలయ్య, ఖమ్మంపాటి వీరస్వామి,కొత్తపల్లి వెంకటేశ్వర్లు (కెవి),బొల్లం ఉపేందర్, ఖమ్మంపాటి శ్రీనివాసరావు,ఉబ్బన రాంబాబు,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ధైర్య సాహసాలకు ప్రతిరూపాలు పోలీసులు

**సత్తుపల్లి, మార్చి23 (ప్రజా జ్యోతి) :** ధైర్య సాహసాలకు ప్రతిరూపాలు పోలీసులని పట్టణంలోని కల్పతరువు రోడ్ లో గల అవని వెంచర్ వాసులు వ్యక్తం చేశారు.సత్తుపల్లి పోలీస్ స్టేషన్లో పనిచేయుచున్న కానిస్టేబుల్ మల్లెల నరేష్ ఈనెల 10నన ఒక అంతర్ రాష్ట్ర కరుడుగట్టిన దొంగను పట్టుకున్న సందర్భంలో కత్తి కత్తిపోట్లకు గురై కోలుకొని వచ్చేనందున అట్టి కానిస్టేబుల్ నరేష్ మరియు అతని సహకరించిన కానిస్టేబుల్ శ్రీనివాస్ లను శనివారం రాత్రి కుటుంబ సభ్యులు వారిని ఘనంగా సన్మానించినారు. ఈ సందర్భంగా అవని వెంచర్ పెద్దలు మాట్లాడుతూ పోలీస్ జాబ్ అంటేనే ధైర్య సాహసాలతో కూడుకున్నదని, వారు అంత ధైర్యంగా ఉండబట్టే ప్రతి ఒక్కరు సమాజంలో సంతోషంగా ఉంటున్నారని వారి సేవలను కొనియాడారు. అనంతరం పట్టణ సీఐ టీ కిరణ్ మాట్లాడుతూ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా కరుడుగట్టిన అంతరాష్ట్ర దొంగలు పట్టుకున్నందుకు వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐలు రఘు, వీరేందర్, అశోక్, మరియు వెంచర్ పెద్దలు టీవీ సుబ్రహ్మణ్యం, ప్రతాపరెడ్డి, దురిశెట్టి శ్రీనివాసరావు డి ప్రసాద్ అనిల్ చౌదరి, రాంబాబు, వెంకటి తదితరులు పాల్గొన్నారు.

## యాజమాన్యం నిర్లక్ష్యానికి 15 వేల జరిమానా



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని మాన్ ఫోర్ట్ హైస్కూల్ ఆవరణలో ఆదివారం చెట్లు నరికిన కొమ్మలు, చెత్తాచెదారం ఒకచోట డంప్ చేయబడిన కారణంగా మంటలు అంటుకుని దట్టమైన పొగ వ్యాపించింది. పక్కనే ఉన్న నివాసితులు వెంటనే మున్సిపల్ అధికారులకు సమాచారం అందించగా, తక్షణమే స్పందించి ఫైర్ డిపార్ట్మెంట్‌కు తెలియజేశారు. ఫైర్ డిపార్ట్మెంట్ సిబ్బంది తక్షణ చర్యలు తీసుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ ఘటనలో స్కూల్ యాజమాన్యం నిర్లక్ష్యం వహించినందున, మున్సిపల్ అధికారులు రూ. 15,000 జరిమానా విధించారు. నగరంలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులు సూచించారు.